విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 9 మే 2024 8పేజీలు

పోటెత్తిన పోస్టల్ బ్యాలెట్

- 17,525మంది ఓటు హక్కు వినియోగం

విశాలాంధ్ర-తిరుపతి: ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. తిరుపతి జిల్లాలో ఎన్నికల విధుల్లో ఉన్నవారు 16,950 మంది, అత్యవసర సర్వీసుల విభాగానికి చెందిన వారు 575 మంది... మొత్తం 17,525మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు పోటీపడి మరీ ఈ పర్యాయం ఓటు హక్కు వినియోగించుకోవడం చర్చనీయాంశంగా మారింది. రాజకీయ పార్టీల ప్రలోభాలకు లొంగకుండా అత్యధిక మంది ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కొసమెరుపు. ఎన్నికల కమిషను ఈ నెల 5,6వ తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి మొదట అవకాశం కల్పించింది. పోస్టల్ బ్యాలెట్ కోసం మొదటి రోజునే బారులు తీరారు. మొదటి రోజునే దాదాపు 70శాతం పైగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. మిగిలిన వారిలో చాలా మంది 6వ తేదీ పోస్టల్ బ్యాలెట్ వేశారు. రెండు రోజుల్లో తిరుపతి జిల్లాలో 90శాతం మంది పైగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. ఇది గమనించిన ఎన్నికల కమిషను పోస్టల్ బ్యాలెట్ కు మరో రెండు రోజులు గడువు పెంచింది. ఫారం-12కు దరఖాస్తు చేసుకుని అప్పటికపుడే ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటు కల్పించింది. దీంతో ఎన్నికల విధుల్లో ఉన్న వారు చాలా మంది ఓటు హక్కు వినియో గించుకున్నారు. అధికారిక నివేదికల ప్రకారం గూడూరులో 2,466మంది, సూళ్లూరుపేటలో

2

కంకి కొడవలి గుర్తుకు ఓటెయ్యండి... తిరుపతి అభివృద్ధికి సహకరించండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి

తిరుపతి నగరంలో జరుగుతున్న ఎన్నికల్లో ఓటర్లు కంకి కొడవలి గుర్తుకు ఓటేసి తిరుపతి అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం శ్రీనివాసం ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి గుడి వీధి నుండి పెద్ద కాపు లే అవుటు మల్లాయగుంట కట్ట నవాబుపేట చిన గంగమ్మ గుడి వీధి , సున్నపు వీధి బండ్ల వీధి గ్రూప్ థియేటర్ ఏరియా తదితర ప్రాంతాల్లో సిపిఐ అభ్యర్థి పి.మురళి గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచి ఓటర్లను అభ్యర్థించడం జరిగింది.

వివరాలు మెయిన్‌లో

సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి పి.మురళిని గెలిపించాలని కోరుతూ బుధవారం సాయంత్రం తిరుమలలో ప్రచారం

జిల్లాలో మొత్తం ఓటర్లు 18,12,980మంది

41,933మంది యువ ఓటర్లు: కలెక్టర్ ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లాలో ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 18-19ఏళ్ల వయసు గల 41,933మంది కొత్త ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని... ఏడు శాసనసభ స్థానాల్లో మొత్తం 18,12,980మంది ఓటర్లు ఉన్నారని కలెక్టరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుపతి జిల్లాలోని గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు పరిధిలో పురుషులు 8,83,330 మంది, స్త్రీలు 9,29,466 మంది, ఇతరులు 184మంది ఉన్నారని ఆయన తెలిపారు. ఇందులో.. 18-19ఏళ్లు వయసు గల ఓటర్లు 41,993 మంది, సర్వీస్ ఓటర్లు 862, ఎన్ఆర్ఐ. ఓటర్లు 291, పీడబ్ల్యూడీ ఓటర్లు 24,596 మంది, 85ఏళ్లు పైబడిన ఓటర్లు 7,924 మంది

2

ముక్కంటీ...!

కరుణ చూపవా...?

- ఐదు నెలలుగా జీతాల కోసం నిరీక్షణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తిం పరమశివుడిని బోళా శంకరుడు అంటారు. అడిగిన వరాలను వెంటనే ఇస్తాడని ఆయనకు ఆ పేరు సార్థకమైంది. నవ గ్రహాలను తనలో ఇముడ్చుకుని రాహుకేతు క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వర ఆలయం జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రఖ్యాతి చెందింది. అటువంటి ఆలయంలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది అవస్థలు అన్నీ ఇన్నీ కావు. వారికి ఐదు నెలల జీతాలు ఇవ్వడానికి అధికారులకు తీరిక దొరకడం లేదు. సరాసరి రోజుకు 4వేలు రాహు కేతు పూజలు జరుగుతున్నాయి. కేవలం పూజల వల్ల ఏడాదికి రూ.100 కోట్లకు పైగా ఆదాయం వస్తోంది.

వివరాలు 2లో

శాస్త్ర ,సాంకేతిక రంగాల్లో ప్రగతికి

సైన్స్ విద్యార్థులే దిక్సూచి

- యస్వీయూ వి. సి. ఆచార్య శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల దినోత్సవ వేడుకలు ఈ రోజు శ్రీనివాస ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమ య్యాయి. గత దశాబ్ద కాలంగా ఆగిన కళాశాల దినోత్సవ వేడుకలు మళ్ళీ ఈ విద్యాసంవత్సరం నుంచి యస్వీయూ ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి ప్రోత్సాహంతో ప్రారంభమైనాయి. కళాశాల దినోత్సవ వేడుకల సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య తులసీ రామకృష్ణారెడ్డి 2023-24 విద్యాసంవత్స రంలో సైన్స్ కళాశాలలో జరిగిన పరిశోధనలు, జాతీయ, అంతర్జాతీయ సదస్సుల వివరాలు తెలియజేశారు. యస్వీయూ సైన్స్ కళాశాల ఆచార్యులు 124జాతీయ , అంతర్జాతీయ సదస్సులలో పాత్ర సమర్పణ చేశారని,24 అవార్డులు ఆచార్యులు పొందరని, 206 పేపర్స్ , 7 పేటెంట్స్ పొందారని తెలిపారు. పూర్వ విద్యార్థుల అందచేసిన ఆర్థిక సహకా రాన్ని కూడా తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యస్వీయూ సైన్స్ కళాశాల పరిశోధనలో, అభివృద్ధిలో , పేటెంట్స్ విషయాల్లో విశ్వవిద్యాలయంలో ముందంజలో వుందని కితాబిచ్చారు.సైన్స్ విద్యార్థులు చురుకుదనంలో , మేధస్సులో ముందు వరుసలో వుండడమే కాకుండా , సాంస్కృతిక కార్యక్రమాల భాగస్వామ్యాన్ని కలిగి వుండడం సంతోషించదగ్గ విషయమన్నారు. న్యాక్ ఉత్తమ గ్రేట్ సాధించడంలో

2

వైసీపీ పాలనలో

మహిళలకు రక్షణ కరువు

- రోడ్‌షోలో నారా భువనేశ్వరి

వివరాలు 2లో

జిల్లాలో మొత్తం ఓటర్లు 18,12,980మంది

(మొదటి పేజీ తరువాయి) ఉన్నారన్నారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే...గూడూరులో 1,19,164 మంది పురుషులు, 1,26,007 మంది స్త్రీలు, 34 మంది ఇతరులు...మొత్తం 2,45,205 మంది ఉన్నారన్నారు. ఇందులో 18-19ఏళ్ల వయసు గల ఓటర్లు 5,320 మంది, సర్వీస్ ఓటర్లు 36, ఎన్.ఆర్.ఐ. ఓటర్లు 46, పీడబ్ల్యూడీ ఓటర్లు 3,174 మంది, 85ఏళ్లు పైబడిన ఓటర్లు 1,395 మంది ఉన్నారని తెలిపారు. సూళ్ళూరుపేటలో 1,18,094 మంది పురుషులు, 1,24,492 మంది స్త్రీలు, 24 మంది ఇతరులు... మొత్తం 2,42,610 మంది ఉన్నారన్నారు. ఇందులో 18-19ఏళ్లు వయసు గల ఓటర్లు 5,275 మంది, సర్వీస్ ఓటర్లు 94, ఎన్.ఆర్.ఐ. ఓటర్లు 28, పీడబ్ల్యూడీ ఓటర్లు 4,209 మంది, 85 ఏళ్లు పైబడిన ఓటర్లు 1,081 మంది ఉన్నారన్నారు. వెంకటగిరిలో 1,18,888 మంది పురుషులు, 1,24,690 మంది స్త్రీలు, ఇతరులు నలుగురు... మొత్తం 2,43,582 మంది ఉన్నారని %ొ% ఇందులో 18-19 ఏళ్ల వయసు గల ఓటర్లు 5,539, సర్వీస్ ఓటర్లు 55, ఎన్ఆర్ఐ ఓటర్లు 34, పీడబ్ల్యూడీ ఓటర్లు 3,490 మంది, 85 ఏళ్లు పైబడిన ఓటర్లు 1,468 మంది ఉన్నారన్నారు. చంద్రగిరిలో 1,52,988 మంది పురుషులు, 1,62,109 మంది స్త్రీలు, ఇతరులు 62 మంది... మొత్తం 3,15,159 మంది ఉన్నారని%ొ% ఇందులో 18-19ఏళ్లు వయసు గల ఓటర్లు 8,061, సర్వీస్ ఓటర్లు 399, ఎన్.ఆర్.ఐ. ఓటర్లు 49, పీడబ్ల్యూడీ ఓటర్లు 4,221 మంది... 85 ఏళ్లు పైబడిన ఓటర్లు 1,255 మంది ఉన్నారన్నారు. తిరుపతిలో 1,49,846 మంది పురుషులు, 1,52,622మంది స్త్రీలు, ఇతరులు35 మంది... మొత్తం 3,02,503 మంది ఉన్నారని...ఇందులో 18-19ఏళ్ల వయసు గల ఓటర్లు 6,460, సర్వీస్ ఓటర్లు 93, ఎన్.ఆర్.ఐ. ఓటర్లు 94, పీడబ్ల్యూడీ ఓటర్లు 2,024మంది, 85 ఏళ్లు పైబడిన ఓటర్లు 1,498 మంది ఉన్నారన్నారు. శ్రీకాళహస్తిలో 1,19,973 మంది పురుషులు, 1,28,549 మంది స్త్రీలు, ఇతరులు 14 మంది... మొత్తం 2,48,536 మంది ఉన్నారని%ొ% ఇందులో 18-19ఏళ్లు వయసు గల ఓటర్లు 6,640, సర్వీస్ ఓటర్లు 97, ఎన్ఆర్ఐ ఓటర్లు 21, పీడబ్ల్యూడీ ఓటర్లు 3,278 మంది, 85ఏళు పైబడిన ఓటర్లు 653 మంది ఉన్నారన్నారు. సత్యవేడులో 1,04,377 మంది పురుషులు, 1,10,997 మంది స్త్రీలు, ఇతరులు 11 మంది... మొత్తం 2,15,385 మంది ఉన్నారని %ొ% ఇందులో 18-19ఏళ్లు వయసు గటల ఓటర్లు 4,898, సర్వీస్ ఓటర్లు 88, ఎన్ఆర్ఐ. ఓటర్లు 19, పీడబ్ల్యూడీ ఓటర్లు 4,200 మంది, 85ఏళ్లు పైబడిన ఓటర్లు 574 మంది ఉన్నారని కలెక్టరు ప్రవీణ్ కుమార్ తెలిపారు.

మహిళలకు రక్షణ కరువు

విశాలాంధ్ర - చిత్తూరు : రామకుప్పం కుప్పం నియోజకవర్గ పర్యటన నిమిత్తం బుధవారం రామకుప్పం మండల కేంద్రమ్కైన బజారు వీధి లో రోడ్ షో లో నారా చంద్రబాబు నాయుడి సతీమణి భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనలో మహిళలకు రక్షణ లేక దాడులు ,దౌర్జ న్యాలు ఎక్కువై మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తు న్నారని తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడి సతీమణి భువనేశ్వరి స్పష్టం చేశారు. బుధవారం కుప్పం పర్యటనలో భాగంగా రెండవ రోజు రామకుప్పంలో పర్యటించారు. బందార్లపల్లి, పల్లికుప్పం, పంద్యాల మడుగు, ననియాల, 89 పెద్దూరు, వీర్నమల, గోవిందపల్లి గ్రామ పంచాయతీల మీదుగా రోడ్ షోలు నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో ప్రత్యేక మేనిఫెస్టో విడుదలతో 20 అంశాలతో అన్ని వర్గాలకు ఆర్థిక అభివృద్ధి చెందుతారన్నారు. రాష్ట్రమంతా వైసీపీతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత ఐదు సంవత్సరాలుగా గంజాయి మత్తులో అత్యాచారాలు, హత్యలు 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని కనీసం వైసీపీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. ఇసుక ,మద్యం, మైనింగ్ భూకబ్జాలతో వైసిపి నేతలు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇతర రాష్ట్రాల్లో రాణించి ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అన్ని వర్గాలకు అభివృద్ధి చెందేలా సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకొచ్చి రైతుల భూములను దోచుకుంటున్నారన్నారు. కుప్పం నియోజకవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో తీసుకొచ్చి అన్ని వర్గాలకు అభివృద్ధి చేయడమే కాక అత్యధిక మెజార్టీ తీసుకొచ్చిన పోలింగ్ బూత్ ప్రాంతాన్ని దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రాక్షస పాలన గద్దతించి ప్రజా ప్రభుత్వ పాలనకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 13 వరకు సైకిల్ స్పీడ్ పెంచి అడ్డు వచ్చిన వారిని తొక్కించుకునైన సరే ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు భరోసా కల్పించారు. నియోజకవర్గంలో లక్ష కోట్ల మెజార్టీ లక్ష్యంగా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, సమన్వయ కమిటీ సభ్యుడు డాక్టర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్చార్జ్ పి ఎస్ మునిరత్నం, చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు మునస్వామి , అంజనేయ రెడ్డి సీతాపతి రామకృష్ణప్ప, నందా రెడ్డి ,రామ్మూర్తి, చలపతి, చిన్న కృష్ణ మహమ్మద్ రఫీ గంట్లప్ప గౌడు ఆదిల్ బాషా మెకానిక్ చాంద్ బాషా, మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

కరుణ చూపవా...?

(మొదటి పేజీ తరువాయి) ఈ పూజల కమీషన్ల కోసం కొందరు అధికారులు, సిబ్బంది, నాయకులు అలవాటు పడి అడ్డూ అదుపు లేకుండా దోచేస్తున్నారనే ఆరోపణ ఉంది. నెలకు రూ.10వేలు జీతం కూడా లేని ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది ఇక్కడ పని చేస్తున్నారు. ప్రతినెల జీతాలు తీసుకుని ఇంటి ఖర్చులకు, పిల్లల చదువులకు, ఇంటి అద్దెలకు ఖర్చు చేసుకుంటారు. అటువంటి వీరికి గత నాలుగు నెలలుగా జీతాలు రాలేదు. ఐదో నెల జరుగుతున్నా ఇప్పటికి జీతాలు ఇవ్వడానికి అధికారులు చొరవ తీసుకోవడం లేదు. ఏజెన్సీ పైన, అధికారులు పైన, సిబ్బంది పైన, ఆడిట్ వారిపైన ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. కొందరు అధికారులు అయోధ్యకు వెళ్లారని వారు వచ్చిన తర్వాత వెంటనే బిల్లులు చెల్లిస్తామని సిబ్బంది నమ్మించారు. అయోధ్యకు వెళ్ళిన వారు తిరిగి వచ్చినా వీరికి మాత్రం జీతాలు ఇంకా రాలేదు. వీరిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు అవస్థలు పడుతున్నారు. పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఎస్పీఎఫ్ సిబ్బంది వేల రూపాయల జీతాలు తీసుకుంటున్నారు. వీరిలో కొందరు దళారులుగా మారిపోయారు. వీరిపై చర్యలు మాత్రం ఉండవు. ఆలయంలో సూది మొన అంత అవినీతి అక్రమాలు జరగడం లేదనే ప్రకటనలు కేవలం వినడానికి మాత్రమే పనికొ స్తు న్నాయి. కోరిన కోరికలు తీర్చే బోళా శంకరుడు కూడా సెక్యూరిటీ సిబ్బందిని కరుణించడం లేదు. అటు దేవుడు కరుణించక.... ఇటు అధికారులు కరుణించక సెక్యూరిటీ సిబ్బంది నానా యాతనకు గురవుతున్నారు. అధికారులు ఎప్పుడు కరుణిస్తారో వాయులింగేశ్వరుడికైనా తెలుసో... లేదో మరి...?

సైన్స్ విద్యార్థులే దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి) సైన్స్ కళాశాల చూపిన ప్రతిభ ప్రశంసనీయమన్నారు.విశ్వవిద్యాలయ గీతంలో దాగివుండే జ్ఞానాన్ని సొంత చేసుకున్న ఎందరో విశ్వవిద్యాలయం కీర్తిప్రతిష్టలు దేశ విదేశాల్లో ఇనుమడింప చేశారని, సైన్స్ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలకు చుక్కాని వంటి వారిని,ప్రస్తుత విద్యార్థులు కూడా ఆ దిశగా పయనం సాగించాలని కోరారు. ఈ సదస్సుకు విశిష్టత అతిథిగా విచ్చేసిన యన్ ఏఆర్ యల్ డైరెక్టర్ డా?అమిత్ కుమార్ పాత్ర మాట్లాడుతూ తాను కళాశాల దినోత్సవంలో పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. మనం జరుపుకొనే సైన్స్ డే ఉత్సవాలు మనలోని ప్రతిభా పాఠవాలు ప్రదర్శించే వేదికలని, పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు ఎన్నో అవకాశాలు సైన్స్ దినోత్సవాలు కల్పిస్తున్నాయన్నారు. కావున ప్రతి సైన్స్ విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు సొంతం చేసుకుంటూ సమాజాభివృద్ధికి , పర్యావరణ పరిరక్షణకు సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి అతిథులుగా పాల్గొన్నారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ , డీన్లు , అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్స్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్, క్రికెట్ , కబడ్డీ మొదలైన క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు అతిథులు మెమొంటోలు అందజేశారు. మధ్యాహ్నం సైన్స్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

పోటెత్తిన పోస్టల్ బ్యాలెట్

(మొదటి పేజీ తరువాయి) 1,818మంది, వెంకటగిరిలో 1,945మంది, తిరుపతిలో 3,837 మంది, శ్రీకాళహస్తిలో 2,478మంది, సత్యవేడులో 1,397మంది, చంద్రగిరిలో 3,584మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఈ తరహాలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడం రికార్డేనని ఆ వర్గాలు చెబుతున్నాయి.

బహిరంగ ప్రకటన

RBL Bank Ltd., Padmavathipuram, Tirupati శాఖ వారి సూచనల మేరకు ఇచ్చు బహిరంగ ప్రకటన ఏమనగా!

తిరుపతి జిల్లా, వడమాలపేట మండలం, వడమాలపేట గ్రామం & పోస్టు, సన్నిధి, డి.నెం.5-57లో కాపురముండు లేట్ హేమాపతి గారి కుమారుడు యం.ఉదయకుమార్ గారు క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిపై మార్టిగేజ్ ఋణం కొరకు పై వారులను సంప్రదించినారు. క్రింది స్థిరాస్తి యం.లక్ష్మమ్మ వద్ద నుండి సెటిల్‌మెంట్ పత్రము తేది. 21.03.2024 దస్తావేజు నెం.3635/2024గా పుత్తూరు రిజిస్ట్రర్ ఆఫీస్ ద్వారా రిజిస్టర్ కాబడి పొంది యున్నారు. సదరు స్థిరాస్తిపై ఎవరికైననూ ఏటువంటి హక్కు, బాధ్యతలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ప్రకటన వెలువడిన 2 రోజులలోగా వ్రాతపూర్వకంగా క్రింది అడ్రస్సుకు తెలియజేయ గలరు. అనంతరము వచ్చు అభ్యంతరములు పరిశీలించబడవు.

షెడ్యూలు: తిరుపతి జిల్లా, పుత్తూరు సబ్ డి., వడమాలపేట మండలం, నెం.22, వడమాల గ్రామ లెక్కదాఖలాలో పంచాయితి 5వ వార్డుకు చేరిన వడమాల గ్రామం, గ్రామ కంఠం సర్వే నెం.119-2లో గల ఇండ్ల జాగాలలో కట్టి యుండు డి.నెం.5-57 (అసెస్‌మెంట్ నెం.349)గా గల ఆర్.సి.సి. ఇంటికి హద్దులు & కొలతల వివరం **తూర్పు:** పి.డిల్లిప్రసాద్ గారి ఇల్లు, **పడమర:** సందు దారి, **ఉత్తరం:** ఖాళీ జాగా, **దక్షిణం:** వీధి. ఈ మధ్య తూర్పు-పడమర: అడుగులు 13.5 మీటర్లు 4.114 ఉత్తర-దక్షిణం: అడుగులు 47.5 మీటర్లు 14.478 అనగా అంతు 641.25 చదరపు అడుగులు లేక 71.25 చదరపు గజములు గల అడుగులు జాగా పూరాయున్ను, సదరు జాగాలో తూర్పు-పడమర: అడుగులు 13.5, మీటర్లు 4.114, ఉత్తర -దక్షిణం: అడుగులు 47.5, మీటర్లు 14.478 అనగా అంతు 641.25 చదుగులలో కట్టియుండడు ఆర్.సి.సి. ఇల్లున్ను సదరు ఇంటికి అమర్చియుండు యావత్తు సామాన్లు పూరాయున్న మరియు కరెంటు సర్వీసుతో సహా, ఈ ఆస్తి మాత్రం.

ఎ.సురేష్, అడ్వకేట్,
19-42-8-620, రాజా రెడ్డి కాలనీ, ఎస్.టి.వి. నగర్,
తిరుపతి-517501. సెల్: 9030442579

Format C-1

Declaration about Criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **N. Venkategowda S/o N.Changegowda,** D.no.2-5, Thotakanuma ,Village & post,V.Kota mandal, 517424.

Name of the political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write "independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Name of constituency : **174- PALAMANER ASSEMBLY CONSTITUENCY**

I, **N. VENKATEGOWDA** (name of the candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and Date	Status of Cases(s)	Section(s) of Acts concerned and brief description of offence (s)
1.	Senior Civil Judge and PRL JMFC, KGF, Kolar Dist. Karnataka	C.C.No.334/2024	Pending	Sec.138 of NI Act (Cheque Bounce) NEGOTIABLE INSTRU MENT ACT Section. 138,NI Act penalizes the dishonour of any cheque which has been issued in the discharge of the whole or part of " any debt or other liability". And the liability of the guarantor and principal debtor is coextensive.

(B) Details about cases of conviction for criminal offences : NO

S.No.	Name of the Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
NOT APPLICABLE			

N. VENKATE GOWDA
S/O N.change gowda,D.no. 2-5,thotakanuma Village & Post,
V.Kota Mandal, phone number 9980851166

నేత్రదాతగా నేంద్రంబాకం లలితమ్మ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేటకు చెందిన ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో భాగంగా సూళ్లూరుపేట,జి.యన్.టి రోడ్డు(వినాయక గుడి దగ్గర)వాస్తవ్యులు లికీ.శే. నెంద్రంబాకం లలితమ్మ (80సం) గారి మరణానంతరం వారి కార్నియాలను, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో సేకరించి చెన్నై శంకరనేత్రాలయ వారికి అందజేయడం జరిగింది. ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో 433వ నేత్రదాత గా నిలిచారుఅని ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు ఎం ఎం. చంద్రబాబు తెలిపారు.

కత్తెరపల్లెలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి ప్రచారం

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని కత్తెరపల్లి గ్రామంలో డిప్యూటీ సీఎం నారాయ ణస్వామి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలందరూ సీఎం జగన్ మోహన్ రెడ్డి వెంటనే ఉన్నారన్నారు. ప్రతి ఇంటికి లక్ష నుండి మూడు లక్షల వరకు లబ్ది పొందారన్నారు. చంద్రబాబు నాయుడిని నమ్మేస్థితిలో ప్రజలు లేరని, సీఎంగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందన్నారు. ఈసారి ఎన్నికలలో నా బిడ్డ కృపా లక్ష్మి కి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా చిత్తూరు ఎంపీగా రెడ్డప్పకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కత్తిరిపల్లెలో ఇంటింట ప్రచారంలో ప్రజలు నారాయణస్వామికి బ్రహ్మరథం పట్టారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని వైసీపీ నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో మాజీ తుడా ప్లానింగ్ అధికారి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి, వైసిపి నాయకులుపద్మనాభరెడ్డి,రాజగోపాల్ రెడ్డి, మురగయ్య, శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ థామస్‌కు బ్రహ్మరథం పట్టిన ఓటర్లు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడి నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తామరస్కు బుధవారం ఓటర్లు ఈదువారిపల్లె గోపిశెట్టి పల్లె గ్రామాలలో బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా డాక్టర్ థామస్ కు, ప్రజా సేవకుడు అయినటువంటి డాక్టర్ పలని మొదలియార్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ థామస్ మాట్లాడుతూ జీడి నెల్లూరు ప్రజలకు సేవ చేయడానికి ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. రానున్నది రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్న చంద్రబాబుతోని సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర రాజధాని లేదు, పోలవరం అభివృద్ధి చెందలేదు, రాష్ట్రంలో అవినీతి అక్రమ కేసులు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. బాబు అధికారంలోకి వచ్చిన మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే. యువతి యువకులకు ఉద్యోగాలు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రం అప్పులపాల తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగింది లేదన్నారు.. ఎమ్మెల్యే కి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి, అదేవిధంగా చిత్తూరు ఎంపీగా ప్రసాదరావుకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు నాయకుడు జనార్దన్ రాజు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరాజు, బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమలనాద్ మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ టిడిపి నాయకులు దాసరి గణేష్, జయ చంద్ర యాదవ్, మోహన్, చెల్లయ్య, రుక్కు బాబు, రాజా, జగన్నాథం, సోమశేఖర్ యాదవ్, ధనంజయ రాజు, హేమంత్ రెడ్డి, సోమశేఖర్, మురళి, చంగల్ రాయులు, గణేష్ రాజు తదితరులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాలెట్ నమూనాతో ప్రచారం..



విశాలాంధ్ర - వి. కోట: ఎన్నికల ప్రచార అంకం ముగియనుండటంతో ఇంటింటికీ వెళ్ళి అభ్యర్థులను గుర్తుచేస్తూ ఓటు ఎలా వేయాలి అని నమూనా బ్యాలెట్ బాక్స్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. బుధవారం స్థానిక ధన్నుపురం ప్రాంతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో జి. జే. సి. ఛేర్మెన్, జిల్లా జెడ్పి సాంఘిక సంక్షేమ శాఖ సలహాదారు అమర్నాథ్ శ్రీనివాసులు, నాయకులు టి. ఎన్. గిరిబాబు,కె.ప్రభాకర్, బాబు, రఫీక్, నదీం, జియ, మంజుల, అంజుం తదితరులు పాల్గొన్నారు.

వైకాపాలో ఇమడలేకే పార్టీని వీడుతున్నాం

- సర్పంచ్ రూపారామ్మూర్తి, సైకిల్ ఎక్కిన సర్పంచ్, అనుచర వర్గం

విశాలాంధ్ర – చంద్రగిరి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇమడలేకే ఆ పార్టీని వీడుతున్నట్టు చంద్రగిరి సర్పంచ్ రూప రామ్మూర్తి తెలిపారు. బుధవారం వారి అనుచర వర్గమంతా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆత్మగౌరవం చంపుకొని ఆ పార్టీలో కొనసాగలేమని సర్పంచ్ వర్గం తెలిపింది. పార్టీలో చేరిన సర్పంచ్ కి అనుచర వర్గానికి పులివర్తి నాని కృతజ్ఞతలు తెలిపారు. చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఫుల్ జోష్ లో ఉంది. ఇప్పటికే వైసీపీ నుంచి ప్రముఖ నేతలంతా టీడీపీలో చేరిపోయారు. బుధవారం చంద్రగిరి సర్పంచ్ రూప రామ్మూర్తి, వార్డ్ మెంబెర్ రేఖ, వార్డ్ మెంబెర్ లక్ష్మి భార్గవి, వార్డ్ మెంబెర్ ప్రవీణ్, వార్డ్ మెంబర్ సాబీర, సుదర్శన్, కుమార్ లు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీలో ఇమడలేక పార్టీని వీడుతున్ననట్లు సర్పంచ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, ఓటమి చెందినా 5 ఏళ్లుగా పులివర్తి నాని చేస్తున్న ప్రజా పోరాటాలు గురించి కొనియాడారు. పంచాయితీలో భారీ మెజారిటీ తీసుకువస్తామని సర్పంచ్ రూపా రామ్మూర్తి, అనుచర వర్గం తెలిపింది. పార్టీలో చేరిన వారందరికీ పులివర్తనాన్ని కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయలవారికోటగ్రామం వైసీపీ కీలక నేత టీడీపీలో చేరిక

- తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం, చంద్రగిరి పాతపేట రాయలవారి కోట గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత తెలగంశెట్టి సుబ్రమణ్యం (చిన్నబ్బ) ఆ పార్టీని వీడారు. బుధవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఏళ్ల తరబడి పార్టీ కోసం కష్టపడుతున్నా వైసీపీలో తగిన గుర్తింపు, గౌరవం లేదని సుబ్రమణ్యం వాపోయారు. ఇంతకాలం తాయిలాలతో కాలం వెళ్లదీస్తూ వస్తున్నారని ఇకపై ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నియోజకవర్గ అభివృద్ధి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ప్రజల్లో కూడా వైసీపీ పై విశ్వాసం సన్నగిల్లిందన్నారు. మార్పు జరగాలన్నా.. నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా తెలుగుదేశం పార్టీ పులివర్తి నాని తోనే సాధ్యమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

- అక్కగార్ల కాలనీకి చెందిన వైసీపీ నేతలు టిడిపిలోకి జంప్

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆ పార్టీ పై, నాయకుడు చెవిరెడ్డి పై విశ్వాసం కోల్పోయి ఎంపిటిసి మాజీ సభ్యురాలు నవనీతమ్మ, సీనియర్ నాయకులు గురుమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ చేరారు. బుధవారం అక్కగార్ల కాలనీకి చెందిన శివ, సుబ్బు, రమణ, ప్రభాకర్, షారుఖ్ ఖాన్, యుగంధర్, అశోక్, పండు, పవన్, రెడ్డి, గణేష్, అంజి, రాజు, సత్య, హరీష్, శివ శంకర్, నాగరాజ, శ్రీను, ధనశేఖర్, శీను, శివ, సుబ్రమణ్యం తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. సంక్షేమం, అభివృద్ధి రెండు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. పులివర్తి నాని ఈ సారి కోటపై పసుపు జెండా ఎగురవేస్తారని స్పష్టం చేశారు. టిడిపిలో చేరిన వారందరికీ పులివర్తి నాని కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం పంచాయతీ పద్మ సరస్సుకు సమీపంలో ఉన్న వైసిపి నాయకులు దొరస్వామి రాజు బుధవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ దొరస్వామి రాజు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిరంతరం కృషి చేసి ఆయన విజయాన్ని కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, యుగంధర్ నాయుడు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా టిడిపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ : మండలం లోని గ్రామం లో టిడిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం అభ్యర్థి కోనేటి ఆదిమూలం కు బిజెపి అభ్యర్థి వరప్రసాద్ లకు ఓట్లు వేసి గెలిపించాలంటూ బుధవారం మండల పార్టీ నాయకులు ఆదేశాల మేరకు పల్లమాల ప్రదేశీకం ప్రచార కార్యదర్శి దాము రెడ్డి పార్లపల్లి పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం చేపట్టా రు. రాష్ట్రం బాగుపడాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి, ఇటింటికి వెళ్లి గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో అభివృద్ధి చెందిన సేవలు పై జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని తెలుగుదేశం పార్టీ జాతీయ నేత నారా చంద్రబాబు నాయుడు 2024 జూన్ నెలలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీ కారం చేయనున్నారు.టిడిపి అధికారంలో వచ్చిన వెంటనే బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ద్వారా సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయడం కాయమంటూ పేర్కొ న్నారు. 13వ తేదీ పోలింగ్ జరుగుతుంది సైకిల్ గుర్తుకే మీ ఓటు వేసి అఖండ విజయంతో గెలిపించాలని ఇంటింటా ప్రజలనుకోరారు ఈప్రచారంలో టి.హరిరెడ్డి, కె అంకయ్య,ఎన్ సిద్దయ్య, సుబ్రహ్మణ్యం యువత, మహిళలు పాల్గొన్నారు .

జీవగ్రం మైదానంలో ఉచిత ఫుట్బాల్ శిక్షణ

విశాలాంధ్ర - రేణిగుంట : జీవగ్రహం మైదానంలో జీవగ్రం ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువతి యువకులకు పిల్లలకు ఉచితంగా ఫుట్బాల్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పాస్టర్లు రెవరెండ్ విక్టర్ జయ్ కుమార్ సన్నీ, సతీష్ లు ప్రార్థన చేసి ఆరంభించారు. రేణిగుంట మండలం గాజులమండ్యం పంచాయతీ జీవగ్రం మైదానంలో బుధవారం ఉదయం కె.ఆర్.సి. విద్యాసంస్థల కరస్పాండెంట్, హైకోర్టు న్యాయవాది పేరూరు మునిరెడ్డి, గాజులమండ్యం ఎస్.ఐ. సునీల్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముని రెడ్డి, సునీల్ మాట్లాడుతూ నేటి యువతకు క్రీడలు అంటే క్రికెట్ తప్ప మరి ఏమి తెలియటం లేదని ఈ జీవగ్రం మైదానంలో ఈ అసోసియేషన్ తరపున ఫుట్బాల్ నేర్పించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు మొబైల్ ఫోన్ల కన్నా మైదానంలో ఆటల పోటీలలో గడపడం మానసిక శారీరిక ఆరోగ్యానికి ఎంతో మంచిదని తెలిపారు ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ అసోసియేషన్ నాయకులు సుధాకర్,, శ్రీపతి, దయాబాబు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వెలమలకు అండగా ఉంటా

- బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులుగా తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే వెలమలకు అండగా ఉంటానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో బుధవారం వెలమ కులస్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే శ్రీకాళహస్తిలో వెలమ సామాజిక వర్గానికి భవనం నిర్మించి ఇస్తామన్నారు. భవన నిర్మాణానికి తనవంతు ఆర్థిక సాయం కూడా చేస్తానని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే నామినేటెడ్ పదవుల్లో వెలమలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీకి వెలమలు మొదట నుంచి అండగా ఉన్నారని... ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూడా తనకు అండగా నిలవాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్డీయే కూటమికి ఓటు వేస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వైసీపీ నేతల బెదిరింపులకు ఎవరూ భయపడవద్దన్నారు. ఓటు ఎవరికి వేస్తారో వేసే వారికి మాత్రమే తెలుస్తుందని... ప్రతి ఒక్కరూ తమ ఓటును స్వేచ్ఛగా వేసుకోవచ్చన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో ఉంటుందన్నారు. శ్రీకాళహస్తిలో గోపాలన్న పాలన రావాలంటే వెలమలందరూ తనను మంచి మనసుతో ఆశీర్వదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి వెలమ సామాజిక వర్గ నేతలు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి, రాంబాబునాయుడు, చెంచయ్యనాయుడు, జయచంద్ర నాయుడు,లక్ష్మమనేనిమధు.చెత్తమనాయుడు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలన్న పాలన కోసం...

సుధీర్ రెడ్డి గెలుపే గాండ్ల కులస్తుల లక్ష్యం

- గాండ్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వంజవాకం గురు దశరథన్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గం లో మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పాలన ఎన్డిఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపే గాండ్ల కులస్తుల లక్ష్యమని గాండ్ల కులస్తుల ఆత్మీయ రౌండ్ టేబుల్ సమావేశంలో గాండ్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వంజవాకం గురు దశరథన్ పిలుపునిచ్చారు . శ్రీకాళహస్తి పట్టణం, ఏడవ వార్డులోని బహదూర్ పేట, గాండ్ల వీధి, శ్రీరామమందిరం ఆవరణలో గాండ్ల కులస్తుల ఆత్మీయ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య విశిష్ఠ అతిథిగా శ్రీకాళహస్తి గాండ్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ స్కిట్ కాలేజ్ చైర్మన్ వంజవాకం గురుదశరథన్ పాల్గొన్నారు. తదనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల చంద్రబాబు నాయుడు విడుదల చేసిన గాండ్ల, తెలికుల బిసి డిక్లరేషన్ లో ప్రకటించిన వరాలు అంతరించిపోతున్న మన కులవృత్తిని కాపాడుకొనుటకు ఎంతోగానో దోహదపడుతుందని తెలిపారు. బొజ్జల సుధీర్ మన గాండ్ల కులస్తులకు కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించి భవన నిర్మాణాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలియజేయడం హర్ష దాయకమని గురుదశరథన్ తెలిపారు. గాండ్ల కులస్తుల ఆత్మీయ రౌండ్ టేబుల్ సమావేశంలో నియోజకవర్గ గాండ్ల సంఘం పెద్దలు పాల్గొని రాబోయే సార్వత్రిక ఎన్నికల సంగ్రామంలో ఎన్డీఏ కూటమి బలపరిచిన తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావుకి కమలం గుర్తుపై ఓటు వేసి, అదే విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కీర్తిశేషులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి తనయుడు, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఇరువురిని గెలిపించాలని కుల సంఘ పెద్దలు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగినది. కార్యక్రమంలో గాండ్ల, తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, 7వ వార్డు మాజీ కౌన్సిలర్ గంగన్న గారి శాంతి, గంగన్న గారి గోవిందరాజులు, కొలత్తూరు కుమార్, నిండ్ర సుధాకర్, గంగన్న గారి సుబ్రహ్మణ్యం, రామచంద్రయ్య, చెంచయ్య శెట్టి, గుడిసె ప్రకాష్, వంకాయల సిద్ధులయ్య, బాలకృష్ణ, గణేష్, కిరణ్, నరసింహులు, చంద్ర, ఉపేంద్ర, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు రావాలి

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు: రాష్ట్రం బాగుపడాలంటే టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని నియోజవర్గ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి నియాజ్ అలీ, టిడిపి పార్లమెంట్ టిఎన్ టియుసి అధికార ప్రతినిధి జీవ రత్నం అన్నారు. బుధవారం మండలంలోని తూగుండ్రం పంచాయతీలో పలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. వారు ప్రచారం చేస్తూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ,ఎంపీ అభ్యర్థి ప్రసాద్ రావు లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీరజాక్షులరెడ్డి శాంత కుమార్, శీనశెట్టి, రాఘవేంద్ర, సంపత్, నరసింహులనాయుడు, కమల్, కుట్టి, గణేష్ పాల్గొన్నారు.

చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధిగా ముడిపల్లి సురేష్

విశాలాంధ్ర - చంద్రగిరి: చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధిగా చంద్రగిరి మండలం, శానంబట్లకు చెందిన ముడిపల్లి సురేష్ రెడ్డిని నియమిస్తూ పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ తనను అధికార ప్రతినిధిగా నియమించినందుకు చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, సీఆర్ రాజన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

టీడీపీలో చేరిన ముస్లిం మహిళలు

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు నగరంలోని 30వ డివిజన్ పరిధిలోని అశోకపురంకు చెందిన ముస్లిం మహిళలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం బీవీ రెడ్డి కాలనీలోని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి నేత ఎల్బీఐ లోకేష్ రెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్సీ దొరబాబు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ పాలనలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని, జగన్ మోహన్ రెడ్డి వింత పోకడలు, అణిచివేత ధోరణిలు నచ్చకుండానే తెలుగుదేశం పార్టీలో చేరామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు అల్లంటి సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి బియ్యపు మధుసూదన్‌రెడ్డిని గెలిపించండి

- బియ్యపు శ్రీవాణి రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బియ్యపు మధుసూదన్ రెడ్డికి మరోమారు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని బియ్యపు శ్రీవాణి రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే పరిపాలన అందించేందుకు, మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించేందుకు శ్రీకాళహస్తి నియోజకవర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత 4 సంవత్సరాలు మీకు అందుబాటులో ఎవరున్నారో ఆలోచన చేయాలని, కరోనా కష్టకాలంలో మీకు అందుబాటులో ఎవరున్నారో ఆలోచన చేయాలని ఓటర్లను కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి దొమ్మరపాలెం లో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్దిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని బియ్యపు శ్రీవాణి రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మవద్దని కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో దొమ్మరపాలెంకు చెందిన సొలాపక్షి కోటి, సొలాపక్షి నాగేంద్ర పురుషోత్తం, ఆనంద్, రవి ఆనంద్ , మోహన్, జగదీష్, సుబ్బయ్య, చంద్రం, శ్రీనివాసులు, చైతన్య, మరియు పట్టణ వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం ముమ్మరంగా ఎన్నికలప్రచారం నిర్వహించారు . కావలి వారి పల్లి గ్రామపంచాయతీ లోని కావలి వారి పల్లి పాతూరు, కావలి వారి పల్లె కొత్తూరు, కే వడ్డేపల్లి గ్రామపంచాయతీ చెంచ లక్ష్మి కాలనీలలో చిత్తూరు పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి ఆధ్వర్యంలోతెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. టిడిపి అధికారంలోకి వస్తే వృద్ధులకు ,వికలాంగులకు ప్రస్తుతం ఇచ్చే 3000 రూపాయల పెన్షన్ 4000 రూపాయలు పెంచడం జరుగుతుందని, స్త్రీలందరికి ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణసౌకర్యం కల్పిస్తారన్నారు. పేద మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ను ఉచితంగా అందిస్తారని, చదువుకునే విద్యార్థులకు ఒక్కొక్కరికి 15000 రూపాయల చొప్పున ఇస్తారన్నారు. అలాగే 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి పులివర్తినానిని ఎమ్మెల్యేగా, దగ్గు మళ్ళ ప్రసాదరావు ను ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెంగలరాయులు, మరియు టిడిపి, జనసేన నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటగిరిలో వైసీపీ నుండి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - వెంకటగిరి : రోజు రోజుకు పెరుగుతున్న వైసీపీ నుండి టిడిపి లోకి గ్రామ, మండల ప్రజా ప్రతినిధులు వలసలువెంకటగిరి నియోజకవర్గంలో స్థానికంగా నివాసం ఉండి సామాన్యులు సైతం నేరుగా కలుసుకొనే అవకాశం ఉన్న కురుగొండ్ల కె మా మద్దతూ అంటున్న నియోజకవర్గ ప్రజలుడక్కిలి మండలం ఆల్తూరుపాడు ఎంపీటీసీ మెట్టకూరు మునిభాస్కర్ రెడ్డి, సర్పంచ్ గుత్తికొండ రత్నయ్య, వైసీపీ మండల నాయకులు కాసారం చైతన్య రెడ్డి గారితో పాటు 60 కుటుంబాలకు పసుపు కండువా కప్పి టీడీపీ లోకి ఆహ్వానిస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణడక్కిలి మండలం దేవలపల్లికి పంచాయతీ వైసీపీ నాయకుడు మారం రెడ్డి యల్లారెడ్డి కి టిడిపి కండువా కప్పిన కురుగొండ్లబాలయపల్లి మండలం చిలమనూరు పంచాయతీ నుండి వైసీపీ చెందిన 30 కుటుంబాల ను టిడిపి లోకి ఆహ్వానించిన కురుగొండ్లనియోజకవర్గ యాదవ సంఘం నాయకులు యాదవ్ ను పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించ కురుగొండ్లకలువాయి మండలం తెలుగురాయపురం పంచాయితీ వైసీపీ నాయకుడు పోలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నీ పార్టీ కండువా కప్పి టీడీపీ లోకి ఆహ్వానించిన కురుగొండ్ల రామకృష్ణ.

నేడు కూడా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు : సార్వత్రిక ఎన్నికలు- 2024 నేపథ్యంలో ఎన్నికల విధులు నిమిత్తం కేటాయించబడిన ప్రభుత్వ ఉద్యోగులు అందరూ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించు కొనుటకు ఈనెల 9వ తేదీ అనగా గురు వారం కూడా మరో అవకాశం కలదని, ఉ.9 గం.ల నుండి సా.6 గం. ల వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంను వినియోగించు కోవచ్చునని, ఎన్నికల విధులు నిర్వర్తించే పిఓ, ఏ పిఓ లు, ఓపిఓలు, బిఎల్వో లు, పోలీసులు ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించు కోవడానికి చివరి అవకాశం అని చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సూపర్‌సిక్స్ పథకాలతో అందరికి లబ్ది

బొజ్జల గెలుపుతోనే శ్రీకాళహస్తికి పూర్వ వైభవం

తొట్టంబేడు మండలం అధ్యక్షులు గాలి మురళి నాయుడు

విశాలాంధ్ర - తొట్టంబేడు : ఎన్‌డిఏ కూటమి సూపర్‌సిక్స్ పథకాలతో మనందరికి లబ్ది చేకూరుతుందని, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డిని గెలిపించుకుంటే శ్రీకాళహస్తికి పూర్వ వైభవం వస్తుందని తొట్టంబేడు మండలం అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఓటర్లకు తెలిపారు. తొట్టంబేడు మండలం చిన్న సింగమల పంచాయతీ నందు మండల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంను బుధవారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ బాబు గారు ప్రవేశపెట్టిన సూపర్ 6 సిక్స్ పథకాలు గురించి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఉమ్మడి మేనిఫెస్టో లోని అంశాలను ప్రతి ఇంటింటికి పోయి వివరించారు. ప్రజలు పడుతున్న కష్టాలు ,బాధలు, సమస్యలు, పోవాలన్న ఈ రాక్షస పాలన అంతం అవ్వాలంటే , ఈనెల 13వ తేదీ జరిగే ఎలక్షన్ లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకి ఓటు వేసి రాష్ట్రం లో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని, శ్రీ కాళహస్తిలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని తెలిపారు. పోలింగ్ బూత్ లోకి పోయిన వెంటనే మొదటి ఓటు ఇవిఎంలో 4వ నెంబరు ఎదురుగా ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ పేరు ఉంటుందని, కమలం గుర్తు పక్కన బటన్ నొక్కలని, రెండవ ఓటు పక్కనా ఉన్నటువంటి ఇవిఎంలో 4వ నెంబర్ ఎదురుగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేరు ఉంటుంది అని సైకిల్ సింబల్ గుర్తు పక్కన బట్టన్ నొక్కాలని, ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలం అధ్యక్షులు గాలి మురళి నాయుడుతోపాటు క్లస్టర్ ఇంచార్జ్ రావెళ్ల మునిరాజా నాయుడు, ఎస్‌సివి కిరణ్, బొకేసం గురప్ప, నేల్లబల్లి సునీల్, చింత గింజల సునీల్, కుమార్, మురళి, కమల్నాథ్, హరినాయుడు, మునికృష్ణ, గోపి, మాధవి, జగ్గయ్య, వెంకటేశులు, సాలి రాజా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి

ఏపీ.పిసి.సి జనరల్ సెక్రటరీ డాక్టర్. ఎస్. బతైయ్య నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎస్సీ, ఎస్టీ, పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే అని, కావున ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలలో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఏపీ.సి.సి జనరల్ సెక్రటరీ డాక్టర్. ఎస్. బతైయ్య నాయుడు ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం, రేణిగుంట మండలంలోని గంగా కాలనీ, ఏ. వి. ఆర్ కాలనీ, తూకివాకం, ఎడల చెరువు, గుత్తి వారి పల్లి, గురవరాజపల్లి, నక్కల కాలవ తదితర గ్రామాల్లో ఏపీ.సి.సి జనరల్ సెక్రటరీ డాక్టర్. ఎస్. బతైయ్య నాయుడు పర్యటించారు. రేణిగుంట లోని నక్కల కాలనీలో చాలా ట్రైబల్ కుటుంబాలు నివసిస్తున్నాయి వారిని ఉద్దేశించి బతైయ్య నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఎస్సీ, ఎస్టీ ల అభివృద్ధికి నెహ్రూ హయాం నుంచి 2014 వరకు వారి సాధక బాధాకలను తెలుసుకొని ఇందిరాగాంధీ హయాంలో ఎస్సీ, ఎస్టీ, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మోదీ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ట్రైబల్ ల్యాండ్లను పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలకు దారా దత్తం చేయాలని కుట్ర పండుతున్నారని కాబట్టి మోడీ ప్రభుత్వం పెద్దపెద్ద వ్యాపారవేత్తలకు, పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తున్నారని, దీనిని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పేద, బడుగు, బలహీన వర్గాలకు, రైతులకు మ్యానిఫెస్టోలో పొందుపర్చిన అన్నిటిని తూచా తప్పకుండా అమలు చేస్తారని, కాబట్టి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమికి ఓటు వేసి గెలిపించాలని ఏపీ.సీ.సీ జనరల్ సెక్రటరీ డాక్టర్. ఎస్. బతైయ్య నాయుడు ఓటర్లు కోరారు.

పరిపాలన దక్షత కలిగిన నాయకుడు చంద్రబాబు

ఎన్నికల ప్రచారంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: పరిపాలన దక్షత కలిగిన ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తిరుపతి జిల్లా సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని ఇరుగుళం, రాజగోపాలపురం, రంగనాధపురం, రేపల్లెవాడ, నారాయణపురం,చమర్థకండ్రిగ, పివిపురం, ఓబుల రాజుల కండ్రిగ, ఆనందపురం ఎస్ టి కాలనీ,అలిమేలుమంగాపురం తదితర గ్రామాల్లో ఆయన పర్యటించి ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్రంలో సు పరిపాలన రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావాల్సి ఉందన్నారు.గత ఐదేళ్లుగా రాష్ట్రంలో విచ్చలవిడిగా విధ్వంసకర పాలన కొనసాగిందని ఆరోపించారు. దీన్ని మళ్లీ పునర్ నిర్మించి అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు తీయించాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.గడచిన ఐదేళ్లలో కేవలం బటన్ నొక్కడే తప్ప ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు.దీంతోపాటు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూరుతుందన్నారు.తదనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం టిడిపి నాయకులతో కలిసి గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ నేపథ్యంలో అభ్యర్థి కోనేటి ఆదిమూలం కు వాడ వాడలా మహిళలు పెద్ద ఎత్తున పూల వర్షం కురిపిస్తూ కొబ్బరికాయలు కొట్టి దిష్టి చేయించారు.ఈ క్రమంలో ఇరుగుళం గ్రామంలో రోడ్ షో నిర్వహించారు.ఓటర్లను కలుసుకొని ఓటును అభ్యర్థించారు.ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. మే 13వ తేదీన జరగనున్న పోలింగ్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి,బిజెపి,జనసేన నాయకులు మాజీ ఎంపీపీ మస్తాన్, టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ సెక్రటరీ రోశయ్య,మాజీ అధ్యక్షులు పరమశివం,ఎమ్మార్పీఎస్ నియోజక వర్గ ఇంచార్జ్ ఐతిమ్ సుధాకర్, జనసేన మండల అధ్యక్షుడు రూపేష్, ప్రభాకర్ రెడ్డి,శశి, ప్రతాపరెడ్డి, బాలసుందరం రెడ్డి,పివిపురం సుబ్ర మణ్యంరాజు, శంకర్ రెడ్డి(చిట్టి రెడ్డి) కోటిరెడ్డి,దామురెడ్డి,సుబ్బు చక్రపాణి రెడ్డి,మురళి(కోళ్ల చిన్న) కుమార్,శోభ, ప్రదీప్ రాధా కృష్ణయ్య,ఆనందయ్య,రవి,బాల మురళీకృష్ణ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో నేదురుమల్లిని గెలిపించండి

విశాలాంధ్ర- వెంకటగిరి : డక్కిలి మండలం నాగవోలు పంచాయతీ లోలి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి ఐదు సంవత్సరాలుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి ప్రజలు ఓటు వేసి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అదేవిధంగా వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దివంగత ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డిలితనయుడు లినేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. అదేవిధంగా తిరుపతి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ లిగురుమూర్తి కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని అందరిని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విజన్ గల నాయకుడు చంద్రబాబు అధికారంలోకి రావాలి

పాశం జస్వంత్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : విజన్ గల నాయకుడు చంద్రబాబు అధికారంలోకి రావాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ తనయుడు పాశం జస్వంత్ కుమార్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని 8వ వార్డులో ఉమ్మడి మ్యానిఫెస్టో పథకాల గురించి ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు మంచి భవిష్యత్ అందించాలన్నా, విజన్ గల నాయకుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలన్నారు. ఉమ్మడి మ్యానిఫెస్టో పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండాల భారతి, యువత గుండాల సందీప్, జగదీష్, వేముల సునీల్, అల్లం వెంకట సాయి, కే సుబ్రహ్మణ్యం స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఎంసిబి ట్రిప్ కావడంతో వీధి దీపాలు వెలగలేదు

- తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కృష్ణా రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి పట్టణ పరిధిలోని మంగళం రోడ్డులో వీధి దీపాల నిర్వహణ బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వుంటుందని, ఎంసిబి ట్రిప్ అయిన కారణంగా వీధి దీపాలు కొంత సమయంపాటు వెలగలేదని ఎపిఎస్ పిడిసిఎల్ తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ యం. కృష్ణా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తిరుపతి పట్టణ పరిధిలో మంగళవారం రాత్రి రోడ్ షోను నిర్వహిస్తున్న సమయంలో వీధి దీపాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు వివిధ దిన పత్రికల్లో ప్రచురితమైన కథనాలపై ఆయన స్పందిస్తూ లీలామహల్ ప్రాంతంలో వీధి దీపాల కోసం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఎంసిబి ట్రిప్ అవడంతో వీధి దీపాలు కొంత సమయంపాటు వెలగలేదని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే సమస్యను గుర్తించి వీధి దీపాలను ఆన్ చేశారని, లీలామహల్ మినహా రోడ్ షో కొనసాగిన మిగిలిన ప్రాంతాల్లో వీధి దీపాలు వెలుగుతూ వున్నాయని వివరించారు. రోడ్ షో నిర్వహణ సమయంలో విద్యుత్ శాఖ నుంచి విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదనితెలిపారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబరు: 1912కు కాల్ చేసి, విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - పాకాల : రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన బుధవారం పాకాల మండలంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని దామలచెరువు గ్రామపంచాయతీ పోలిశెట్టి వారి పల్లికి చెందిన నరసమ్మ (90)అనే వృద్ధురాలు బుధవారం మధ్యాహ్నం దామల చెరువు హై స్కూల్ గేటు వద్దచిత్తూరు ం కర్నూలు జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొంది దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆమెను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నరసమ్మ మృతి చెందింది ఈ సంఘటనపై ఎస్సై మహేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీలో చేరిన ముస్లిం మహిళలు

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు నగరంలోని 30వ డివిజన్ పరిధిలోని అశోకపురంకు చెందిన ముస్లిం మహిళలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం బీవీ రెడ్డి కాలనీలోని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి నేత ఎల్బిఐ లోకేష్ రెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్సీ దొరబాబు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ పాలనలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని, జగన్ మోహన్ రెడ్డి వింత పోకడలు, అణిచివేత ధోరణిలు నచ్చకుండానే తెలుగుదేశం పార్టీలో చేరామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు అల్లంటి సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్-2024 ఫలితాలలో

జిల్లా స్థాయి ప్రథమ ర్యాంకుతో "విశ్వం" సంచలన విజయం

విశాలాంధ్ర-తిరుపతి : తిరుపతి వరదరజనగర్‌లోని విశ్వం విద్యా సంస్థల నందు 2024వ సంవత్సరం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ కు శిక్షణ పొందిన విద్యార్థులు 100 శాతం అర్హత సాధించడంతో పాటు జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులను సొంతం చేసుకుని విశ్వం విద్యా సంస్థలకు తిరుగులేదని నిరూపించారు. కే.సాహిత్(4171430) 118/120 మార్కులతో జిల్లా స్థాయి ప్రథమ ర్యాంకు సాధించి విజయకేతనం ఎగురవేశారు.సి.తన్మయి (4171322),కే.నిత్య శ్రీ కల్యాణి(4191438), ఎం.విగ్నేష్ (4151274) లు 106 పై గా మార్కులు,లక్ష్మి శ్రీవర్ధన్(4151275)105 మార్కులను సాధించి జిల్లా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సాధించారు. వీరితో పాటు సంతోష్, హేమశ్రీ,గీతిక,గురు విక్రమ్,ధర్శిత ప్రియ,సాయి శ్వేత, నిఖిలేశ్వర్,నవదీప్,మోహిత్ లు జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించారు, సబ్జెక్టుల వారీగా మాథ్స్ లో 50/50,ఫిజిక్స్ లో 40/40 మరియు కెమిస్ట్రీ లో 29/30 మార్కులతో ప్రభంజనం సృష్టించారు.ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ఎ యన్.విశ్వ నాథ్ రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థులకు రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించడం ఆనవాయితీగా మారింది అని తెలియజేశారు, గత 34 సంవత్సరాలుగా సంచలన ఫలితాలు సాధించి రికార్డులు తిరిగి రాయడం తమ విద్యార్థుల ఫలితాలతో సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ విద్యే ప్రథమ ధ్యేయంగా బోధిస్తున్నటువంటి అధ్యాపక బృందానికి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు సంస్థ అధినేత కృతజ్ఞతలు తెలియజేశారు.స్ఫూర్తిదాయకమైన విద్యను అందిస్తూ విజయ సాధనకు తోడ్పడటం "విశ్వం" విద్య సంస్థలకు సాధ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విద్యార్థుల్ని అభినందించారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల సమావేశం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం కందూరు గ్రామంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా జిల్లా అధికారులు ఆదేశాల మేరకు సమస్యాత్మక ప్రాంతాల్లో స్థానిక ఎస్.ఐ.నరసింహులు మరియు సిబ్బంది పర్యటించారు. అనంతరం కందూరు లోని గ్రామస్తులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ప్రజలు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలను చేపట్టరాదని తెలిపారు. అలాగే ఎవరూ ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉండాలని సూచించారు. ఎన్నికల్లో తమ యొక్క ఓటును నిర్భయంగా తమకు ఇష్టమైన వారికి వేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లు గొడవలు తావులేకుండా ఉండాలని కోరారు.ముఖ్యంగా యువత గొడవలు కు దూరంగా ఉండి తమ భవిష్యత్తు కు మిరే బాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

సెక్టార్ బిఎల్ వాళ్లతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఈనెల 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికల సంబంధించి రిటర్నింగ్ అధికారి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రూటు అధికారులు మరియు సెక్టార్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొని పోలింగ్ తేదీన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, విధులు గురించి రిటర్నింగ్ అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి సూళ్లూరుపేట చంద్రముని తెలియపరిచారు.

వైసిపి ట్రాప్‌లో పడొద్దు.. కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర -చిత్తూరు : 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని సరికొత్త డ్రామాలకు తెరతీసిన, వైసీపీ నాయకుల ట్రాప్ లో పడొద్దు అని ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు హెచ్చరించారు. వారి కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోయి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని విజ్ఞప్తి చేశారు.పూతలపట్టు నియోజకవర్గం,అయ్యప్ప గారి పల్లి పంచాయతీ, కొండ కింద పల్లిలో బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని, రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూప్రజల జీవితాలతో వెలుగులు నింపాలని ,టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు సంకల్పించారని తెలియజేశారు.ముఖ్యంగా మహిళా సాధికారత కోసం స్త్రీ శక్తి పేరుతో పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు.అంతేకాక అన్నదాతలకు అండగా నిలిచేందుకు ఏడాదికి 20,000 రూపాయలు పెట్టుబడి నిధి కింద ఇవ్వనున్నట్లు చెప్పారు.అదేవిధంగా పల్లె ప్రాంతాలలో నెలకున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతానన్నారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నీటి ఎదడ నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అపన్నహస్తం అందించేందుకు తాము సంసిద్ధమయ్యామని, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు బలపరచాలని, ఎన్డీఏ కూటమిని గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు శంకర నాయుడు, ప్రభాకర్ నాయుడు, మోహన్ నాయుడు, హిమగిరి నాయుడు, ప్రజలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే

ఎస్సీ ఎస్టీలకు రక్షణ, అభివృద్ధి, సంక్షేమం

టిడిపి తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఎస్సీ ఎస్టీలకు రక్షణ అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని టిడిపి తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా చిందేపల్లి ఎస్టీ కాలనీ వాసులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు తదితర సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన వైసిపి ఐదేళ్ల పాలనలో అవినీతి అరాచక పాలనే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాలపై దాడులు ఎక్కువగా జరిగాయని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు నవరత్నాలు పేరుమీద దారి మళ్లించారని, గడిచిన ఐదేళ్లలో ఎస్సీ ఎస్టీలు అభివృద్ధికి నోచుకోలేదని, దళితుల ఓట్లతో గద్దెనెక్కిన సీఎం జగన్మోహన్ రెడ్డి దళితుల అభ్యున్నతిని కుంటుపరిచి దళితులపై దాడులకు పాల్పడుతు వారి శవాలను డోర్ డెలివరీ చేసిన హంతకులకు అండగా నిలిచి దుర్మార్గంగా వ్యవహరించారని విమర్శించారు. దళితులకు చెందిన 27 పథకాలను రద్దుచేసి దళితుల ద్రోహిగా జగన్ మిగిలిపోయారనిచ ఐదేళ్లలో విద్యా ఉద్యోగ సంక్షేమం రాజకీయ రంగంలో దళితుల అభివృద్ధిని 20 ఏళ్ళు వెనక్కి నెట్టిన వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ పథకాలతో పాటు ఎస్సీ ఎస్టీలకు 50 సంవత్సరాలకే పింఛను, ఎస్సీ, ఎస్టీ, బ్యాంక్ లాగ్ పోస్టుల భర్తీ తో పాటు సబ్ ప్లాన్ నిధులు వారి అభివృద్ధి సంక్షేమానికి ఖర్చు చేసి ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను తిరిగి ప్రవేశపెడతామని చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో ఇవ్వడం జరిగిందని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీలు కూటమి వెంటే ఉండేందుకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లో మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప గడచిన ఐదేళ్లలో అవినీతి అక్రమాలు భూకబ్జాలే తప్ప అభివృద్ధి జరగలేదని, నేటికీ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో గిరిజనులు పూరిగుడిసెల్లో నివసిస్తూ బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి లో మళ్లీ గోపాలన పాలన కోసం కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించి ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించి మళ్ళీ శ్రీకాళహస్తిలో గోపాలన పాలన తెచ్చుకొని నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేద్దామని అన్నారు.

నగరిలో వైసీపీ ఖాళీ

వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీ లో చేరిన ప్రముఖులు సీనియర్ నాయకులు



విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి ప్రముఖ చేరికలు పార్టీలో చేరిన వారిలో శ్రీశైలం ఆలయ మాజీ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి, వడమాలపేట జడ్పిటిసి మురళీధర్ రెడ్డి, విజయపురం మండల మాజీ అధ్యక్షుడు, ఎంపీటీసీ లక్ష్మీపతి రాజు, కొప్పేడు ఎంపీటీసీ రెడ్డివారి భాస్కర్ రెడ్డి, చవరంబాకం సర్పంచ్ మనోహర్ నాయుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ నాగభూషణం రాజు, కైపాకం సర్పంచ్ ప్రభాకర్,జి ఎన్ కండ్రిగ సర్పంచ్ జయచంద్రా రెడ్డి, నెట్టేరి సర్పంచ్ మురళి, శ్రీ రామాపురం సర్పంచ్ గార్లపాటి జయమ్మ, కొప్పేడు సర్పంచ్ సంపూర్ణ, చవరంబాకం ఎంపీటీసీ విజయ,నగరి మునిసిపల్ మాజీ కౌన్సిలర్ గౌరీ, కాయం మాజీ సర్పంచ్ తులసీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వెంకటగిరిలో నేడు నేదురుమల్లి వర్ధంతి సభ

విశాలాంధ్ర - వెంకటగిరి: గురువారం ఉదయం 8:00 గంటలకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసం నందు వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. కావున ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, వైఎస్ఆర్పి నాయకులు మరియు కార్యకర్తలు అందరూ రావలసిందిగా రామ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

గొడవ లకు దిగితే కఠిన చర్యలు :ఎస్ఐ

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మండల పరిధి లోని అన్ని పార్టీల నాయకులు ఈ నాలుగు రోజులు సంయమనం పాటించి ఎలాంటి గొడవలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి గొడవలు జరగకుండా ప్రచారాలు నిర్వహించుకోవాలని బైరెడ్డిపల్లి ఎస్సై కృష్ణయ్య తెలిపారు. గొడవలు ఎక్కడ జరిగిన వాటికీ కారణమైన వారి పైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు..ఇంకా 4 రోజులు , ప్రచార సమయం లో ఏవైన పార్టీలు ఎదురు పడినప్పుడు ఎలాంటి గొడవలకు తావు ఇవ్వకుండా సర్దుకొని వెళ్ళాలి , పర్మిషన్ తీసుకుని ప్రచారాలు చేసుకోవాలని,.అదేవిధంగా ఈ ఎలక్షన్ సందర్భంగా ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే గొడవలకు దిగితే నాన్ బెయిలబుల్ కేస్ లు రిజిస్టర్ చేసి వెంటనే రిమాండ్ కు తరలిస్తామని అన్నారు.అదేవిధంగా చిన్న చిన్న గొడవలకు రాజకీయం అపాదించవద్దని అన్నారు.అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు ప్రశాంతంగా ఎలక్షన్ లు జరిగేందుకు సహకరించాలని కోరారు.బైరెడ్డి పల్లి పి ఎస్ ఎస్సుడైనా సరే ఏ సమస్య వున్న తన ఫోన్ నెంబర్ 9440900696 కు చేయగలరని ఎలాంటి గొడవలు మాత్రం పెట్టుకోవద్దని సూచించారు.

కామాక్షి నగర్లో బిజెపి ప్రచారం

విశాలాంధ్ర - గూడూరు : దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ అవసరమని ప్రధానిగా నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును ఎన్నుకోవాలని బీజేపీ పట్టణాధ్యక్షులు బాలకృష్ణమనాయుడు అన్నారు. బుధవారం గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని కామాక్షినగర్ లో గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి యువనాయుకులు దయాకర్ తో కలిసి కూటమి ఎంపి అభ్యర్థి వరప్రసాద్ రావు, ఎమ్మెల్యే సునీల్ కుమార్ ల గెలుపుకు మద్దతుగా విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ప్రచారంలో నాయకులకు మహిళలు మంగళ హారతులు పడుతూ గజమాలతో స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రం నుంచి బిజెపి నాయకులు గుత్తా సూరజ్ నాయుడు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, ఓబిసి అధ్యక్షులు కటికాల సురేష్, ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసుల గౌడ్, ఆల్ ఇండియా బిసి, ఎస్టి, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మధిర సునీల్ కుమార్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివ, డాక్టర్ మహేష్, ఏ. దిలీప్ కుమార్, బిజెపి మహిళా నాయకులు. గుంజి భవాని, బిజెపి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

10 నుంచి 12వ తేదీ వరకు

భగవద్ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి: అన్నమాచార్య కళామందిరంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మే 10 నుండి 12వ తేదీ వరకు శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ భగవద్ రామానుజాచార్యులపై సాహితీ సదస్సు, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మే 10వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనాలతో శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం తిరుపతికి చెందిన ఆచార్య చక్రవర్తి రంగనాథన్ " శ్రీ రామానుజ వైభవం" పై ఉపన్యసిస్తారు. తరువాత తిరుపతికి చెందిన శ్రీమతి రేవతి బృందం భక్తి సంగీత కార్యక్రమం జరుగనుంది.

నేటి మధ్యాహ్నం వరకు పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం

విశాలాంధ్ర-తిరుపతి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గరువారం మధ్యాహ్నం వరకు పోస్టల్ బ్యాలెట్ కు అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుపతి జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలు, ఇతర జిల్లా ఓటర్ల కోసం జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు గడువు పొడిగించామని ఆయన తెలిపారు. ఇతర జిల్లాలో ఓటు కలిగి, తిరుపతి జిల్లాలో పనిచేస్తూ... గత నెల26వ తేదీలోపు తిరుపతి జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు సమర్పించిన వారు తిరుపతి ఎస్వీయూ క్యాంపస్ హైస్కూల్ లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టరు ప్రవీణ్ కుమార్ సూచించారు.

సత్యవేడులో ముగిసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

చివర రోజైనా నాలుగో రోజు 100 ఓట్లు పోలింగ్

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ బుధవారంతో ముగిసింది. చివరి రోజు అయిన నాలుగో రోజు 100 ఓట్లు పోలైనట్లు సంబంధిత పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి అలీఖాన్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల విధులకు వెళ్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది. ఈ నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నాలుగో రోజు 93శాతం నమోదయింది. ఓటు హక్కు వినియోగించుకోవడానికి పలువురు ఉద్యోగులు క్యూలైన్లో బార్లు తీరారు. కాగా తొలి రోజు ఆదివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్లో 1366 ఓట్లకు గాను 779 ఓట్లు పోలయ్యాయి. రెండో రోజు సోమవారం 427 ఓట్లు పోల్ కావడం జరిగింది. మూడో రోజు101 ఓట్లు పోల్ కావడం జరిగింది. నాలుగోరోజు 100 పోలయ్యాయి. కాగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్లో 1407 మంది ఓటర్లు ఓట్లు వినియోగించుకున్నారు.

నీరాజనాల మధ్య సాగిన భువనేశ్వరి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -చిత్తూరు : రామకుప్పం రెండు రోజుల పర్యటన నిమిత్తం కుప్పం నియోజకవర్గానికి వచ్చిన చంద్రబాబు నాయుడి సతీమణి నారా భువనేశ్వరి బుధవారం మండల కేంద్రంలోని బజారు వీధి మరియు మండల పరిధిలోని పంద్యాలమడుగు పీఎంకే తాండా ఎస్ గొల్లపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు అనంతరం పీఎంకే తాండా గ్రామానికి చెందిన సుమారు పది కుటుంబాలు నారా భువనేశ్వరి సమక్షంలో వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు నూతనంగా పార్టీలో చేరిన వారికి ఆమె పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు రానున్నది తెలుగు దేశం ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కోరే ప్రభుత్వమని చంద్రబాబు నాయుడికి భారీ మెజార్టీతో గెలిపించి కూటమి ప్రభుత్వం విజయానికి కృషి చేయాలని కోరారు అదేవిధంగా పీఎంకే తాండా ప్రజల కోరిక మేరకు ఓం శక్తి దేవాలయం నిర్మించడానికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు వెంటనే స్పందించి తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని హామీ ఇచ్చారు కార్యక్రమంలో ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్, గౌనివారి శ్రీనివాసులు, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త మునిరత్నం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, మునస్వామి, సీతాపతి, రామకృష్ణప్ప, చలపతి , చిన్నికృష్ణ, విజయ్ కుమార్ రెడ్డి, మహమ్మద్ రఫీ గంట్లప్ప గౌడు మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై వైకాపా తప్పుడు ప్రచారాలు

విశాలాంధ్ర-కోట: రాష్ట్రంలో కేంద్ర ప్రవేశపెట్టిన పథకాలను వైకాపా ప్రభుత్వం తమపథకాలుగా ప్రకటించుకుంటూ ప్రజలను మోసం చేస్తుందని బిజెపి రాష్ట్ర సెక్రటరీ కుక్కల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. కోట మండలం విద్యానగర్ లో బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు మార్చి జగనన్న కాలనీలుగా, ఆయుష్మాన్ భారత్ ను, వైయస్సార్ ఆరోగ్యశ్రీగా, పీఎం కిసాన్ యోజన పథకాన్ని పేరు మార్చి రైతు భరోసాగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 7500 కి మరో 6000 కలిపి మొత్తం 13500 రూపాయలు తామే ఇస్తున్నట్లుగా గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా పేదలకు ఇచ్చే ఉచితరేషన్ బియ్యం తమవిగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు, అలాగే సచివాలయ నిర్మాణాలు, నాడు, నేడు వంటి కార్యక్రమాలన్ని కేంద్ర ప్రభుత్వం నిధులు ద్వారా జరుగుతున్నాయని తెలిపారు. గృహనిర్మాణ పథకాలకు ఒక ఇంటికి 1,80,000 కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే ఆ నిధులు కూడా తమవేనని చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధిలోకి తీసుకో రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. గూడూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని ప్రజలు ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థులైన పాసిం సునీల్ కుమార్ కు సైకిల్ గుర్తుపై పార్లమెంట్ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ కు తామర పువ్వు గుర్తుపై తమ యొక్క ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, పాదర్తి. కోటారెడ్డి, పనబాక కోటేశ్వరరావు, సారంగం. రమేష్ బాబు, అంబరీష, వాసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే గూడూరు ప్రజల రుణం తీర్చుకుంటా

వైసీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్

విశాలాంధ్ర - గూడూరు : మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలిపిస్తే గూడూరు ప్రజల రుణం తీర్చుకుంటానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని 14వ వార్డులో వైసీపీ పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించి పంపిన ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే గూడూరు పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. తొలుత కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే అభ్యర్థికి గజమాలలతో స్వాగతం పలుకుతూ మంగళహారతులతో నీరాజనాలు పలికారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి ఓట్లు అడిగే ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గూడూరు పట్టణానికి రెండు పూటలా తాగునీటి సరఫరా చేయిస్తానని, రోడ్లు, పారిశుద్ధ్య అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా గూడూరులో పెచ్చు మీరు పోతున్న రౌడీయిజాన్ని అరికట్టి వ్యాపారస్తులకు సహకారంగా ఉంటానన్నారు. అమలు చేయలేని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసే కూటమి నాయకుడు చంద్రబాబు నాయుడుకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. మేరిగ మురళిధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి మురళీధర్ ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురుమూర్తిని భారీ మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కానుకగా అందిద్దామన్నారు. ఈ ప్రచారంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ, మేరిగ మురళి తనయుడు డాక్టర్ రేవంత్ చక్రవర్తి, జేసిఎస్ కన్వీనర్ చేవూరు విజయ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లు విజయకుమార్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు నాశిన నాగులు, బత్తిని విజయకుమార్, అన్నం మురళి గౌడ్, శ్రీహరి, తాళ్లూరి శ్రీనివాసులు, హరీష్ గౌడ్, నారాయణ రెడ్డి, వినోద్ గౌడ్, కార్యకర్తలు, నాయికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

శివశక్తి డైరీపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం

– రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

విశాలాంధ్ర – పుంగనూరు: శివ శక్తి డైరీ పై నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అసత్య విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి హెచ్చరించారు ఆయన బుధవారం రోజున పట్టణంలోని వైయస్సార్ పార్టీకి చెందిన పీకేయం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రోజున టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రజా బలం సభలో ఇష్టం వచ్చినట్లు మా శివశక్తి డైరీ పై అసత్య వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు ప్రతి ఏటా 25 కోట్ల రూపాయల టర్నోవర్ బిజినెస్ ఉంటే వారు మాత్రం సంవత్సరానికి 130 కోట్ల రూపాయలు రైతుల నుండి దోచుకుంటు న్నామని పేర్కొనడం మంచిది కాదన్నారు అదేవిధంగా మామిడి రైతుల నుండి ప్రత్యేక 130 కోట్ల రూపాయలు దోసుకుంటున్నామని అవాస్తవాలు ప్రజల కు చెప్పున్నారన్నారు ఎక్కడెక్కడ నుండి మామిడి కాయలతో పాటు అనేక రకాల పండ్లను సేకరించి మా ఫ్యాక్టరీ నందు ఉత్పత్తి చేస్తున్నాం గానీ ఏ రైతుకి ఇబ్బంది పెట్టి దోచుకోలేద న్నారు మేము అలాగా రైతుల నుండి దోచుకున్నట్లయితే మా వల్ల నష్టపోయి ఉంటే అలాంటి రైతులు మాకు ఓటు వేయనవసరం లేదని చెప్పున్నాను అన్నారు మరి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి అవినీతి చేసి డబ్బులు సంపాదిం చలేదని మూడు రోజుల్లోగా ఎక్కడైనా ప్రమాణం చేయడానికి ఆయన సిద్ధమా అంటూ సవాలు విసరడం జరిగింది నల్లారి అమర్నాథ్ రెడ్డి కుమారుడు అయితే మేము పిలిచిన చర్చికి రావాలని లేనిచో ఆయనను మాడగా పిలవాల్సి ఉంటుందని హెచ్చరించారు నియోజకవర్గంలో పరిశ్రమల అభివృద్ధి చేశాము గానీ ఏ ఒక్క రైతు నుండి గాని ప్రజలు నుండి గాని ఒక రూపాయి దోచుకున్న సందర్భం లేదన్నారు ఇద్దరు ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు పుంగనూరు నియోజవర్గానికి ఏ ఒక్క అభివృద్ధి చేయలేదు గాని అభివృద్ధి చేసిన మాపైన పనికిరాని విమర్శలు చేస్తున్నారన్నారు మే 13న జరిగే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థికి పూర్తి మెజార్టీ రావడం జరుగుతుందన్నారు దీనితో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మరల హైదరాబాద్కు దత్త బుట్ట సర్దుకుని వెళ్లడానికి టికెట్లు బుక్ చేసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది పుంగనూరు నియోజకవర్గ ప్రజలు మూడు పర్యాయాలు మా కుటుంబాన్ని అవమానంతో గెలిపించడం జరిగిందని నియోజకవర్గ ప్రజలను నియోజకవర్గాన్ని మా తల్లిగా భావించి వారికి సేవలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పీకేఎం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం మార్కెట్ కమిటీ చైర్మన్ నాగరాజు రెడ్డి ఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి చంద్రారెడ్డి యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి చెంగారెడ్డి మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవకు కరుణాకర్ రెడ్డి తగడు

కూరగాయాల మార్కెట్ గేట్ తగ్గిస్తాం

– ఎన్డీఏ కూటిమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర – తిరుపతి : శ్రీవేంకటేశ్వర స్వామి సేవకు టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి తగదని తెలుగుదేశం...బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అన్నారు. దౌర్జన్యాలు, కబ్జాలు, గంజాయి అమ్మకాలతో భూమున కరుణాకర్ రెడ్డి కోట్ల రూపాయలు సంపాదించాడని ఆయన ఆరోపించారు. బుధవారం ఉదయం ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రచారం నిర్వహించారు. అన్నారెడ్డి యువరాజ్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డీల ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. మార్కెట్ వ్యాపారులు ఆరణి శ్రీనివా సులకు ఘనస్వాగం పలికారు. జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసుపై ఓటేసి గెలిపించాలని శ్రీనివాసులు కోరారు. కూరగాయలను స్వయంగా ఆరణి శ్రీనివాసులు తూకం వేసి కొనుగోలుదారులకు కూరగాయలు అమ్మారు. ఈసందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబు నుంచి వచ్చిన తాను కూరగాయలు అమ్మినట్లు చెప్పారు. కూరగాయలు అమ్మడం తప్పైనట్లు భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించడం సిగ్గుచేటని ఆయన విమర్శిం చారు. కాంట్రాక్టర్గా న్యాయబద్దంగా సంపాదించినట్లు ఆయన తెలిపారు. సెటల్మెంట్స్ కబ్జాలు, గంజాయి అమ్మకాలతో కోట్ల రూపాయలు సంపాదించాడని ఆయన ఆరోపించారు. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లో తాగునీటి సమస్యను ప్రభుత్వం వచ్చిన రెండునెలల్లో పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. వ్యాపారస్థుల కోసం షెడ్స్ కట్టించనున్నట్లు ఆయన తెలిపారు. గేట్ రేటును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంచేశారని ...ప్రభుత్వ ధరనే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ఆరణి శ్రీనివా సులు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులిగోరు మురళీకృష్ణా రెడ్డి,నాయు డమ్మ, బిజేపి నాయకులు భానుప్రకాష్ రెడ్డి, జనసేన నాయకులు లక్ష్మీపతి రాయుల్, మాధవరం, అలాగే అన్నారెడ్డి క్రిష్ణారెడ్డి, జానికి రామ్ రెడ్డి, బిఎస్ బాలాజీ, ప్రకాష్, సాంబ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరిని కలిసిన బోయకొండ మాజీ చైర్మన్

విశాలాంధ్ర – పుంగనూరు: కుప్పానికి విచ్చేసిన తెలుగుదే శం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వ రమ్మను బుధవారం రోజున బోయకొండ మాజీ చైర్మన్ పుంగనూరు టిడిపి సీనియర్ నాయకులు ఎస్కే వెంకటరమ ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం సాయి శక్తుల పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను గెలిపించుకోవాలని ఆమె సూచించినట్లు ఎస్కే వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు మేము సైతం టిడిపి గెలుపు కోసం పార్టీ నాయకులను కార్యకర్తలు సమన్వయం చేసుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పనిచేయడానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అందులో భాగంగా పలమనేరు నియోజకవర్గం పరిధిలో బైరెడ్డిపల్లి వీకోట మండలాల్లో గత పది రోజులుగా పార్టీ గెలుపు కోసం పనిచేయడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరుని సేవలో ప్రముఖ నిర్మాత గౌరీకృష్ణ

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారిని మన ఊరు పొలిమేర 2 నిర్మాత గౌరీ కృష్ణ బుధవారం దర్శించు కున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం శ్రీకాళహస్తీశ్వరాలయంకు విచ్చేసిన ప్రముఖ సినీ నిర్మాత గౌరీ కృష్ణకు దేవస్థానం అధికారులు దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు పొలిమేర 2 సినిమా ప్రజల ఆదరణ పొందడం వలన శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు తెలిపారు. మన ఊరి పొలిమేర పార్ట్ 2 సినిమాకి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

నాపై చేస్తున్న అసత్య ఆరోపణలకు ప్రమాణానికి సిద్ధమా

– చిత్తూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్

విశాలాంధ్ర –చిత్తూరు : సోషల్ మీడియాలో చేసిన ట్రోలింగ్లకు నేను కాణిపాకంలో ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చిత్తూరు తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్ తెలియజేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా గెలుపొందు తుందని, ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక సోషల్ మీడియా వేదికగా వైసిపి బురద జల్లే రాజకీయాన్ని చేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి, ఆయన అనుచరులు నాపై ఆధారాలు లేని వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వారు విమర్శించిన వాటిపై నేను కాణిపాకంలో ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన కూడా ఎర్రచందనం స్మగ్లింగ్, లాటరీ టికెట్లు విక్రయాలు, ఇసుక అక్రమ రవాణా, పేకాట లాంటి వాటిని చేస్తూ అక్రమంగా సంపాదించ లేదని ప్రమాణం చేయగలరా అని సవాల్ విసిరారు. ఎన్నికల అధికారులకు సమర్పించిన అఫిడవిట్లో విజయానంద రెడ్డిపైన స్మగ్లింగ్, వనసంపద దోపిడీ, మత కల్లోలాలు కేసులు కలిపి మొత్తం14 పైగా కేసులు ఉన్నాయని, మతక లోహాలకు సంబం ధించిన కేసులో సైతం ముద్దాయిగా ఉన్నానని ఆయన సమర్పిం చారని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో వీటన్నిటి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు ఈ రకమై నటువంటి నిరాధార ఆరోపణల కుట్ర కోణాలకు సోషల్ మీడియాని వేదికగా చేసుకుని తనపై ట్రోల్ చేస్తున్నారని మండిపడ్డారు. వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో కచ్చితంగా బుద్ధి చెప్పే బాధ్యత చిత్తూరు ప్రజలు తీసుకుంటారన్నారు. దీంతోపాటు తనపై అసత్య ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై తగిన చర్యలు చేపట్టాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ 14 కేసుల్లో ముద్దాయి, పిడి యాక్ట్ నిందితుడు చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాజమండ్రి జైల్లో చిప్పకూడు తిన్నాడని ఎద్దేవా చేశారు. పోలీస్ స్టేషన్ కనిపిస్తే షర్టు ఇప్పే కల్చర్ తో తను స్మగ్లర్ అని తానే గుర్తుంచు కున్నాడని వ్యంగాస్త్రం వేశారు. విజయానంద రెడ్డి ఓటమి దాదాపు ఖరారైందని, ఫ్రస్టేషన్లో ఏం చేయాలో అర్థం కాకుండా చౌకుమార్ పనులు చేసుకుంటూ దిగజారుడు రాజకీయం చేస్తున్నాడని మండిప డ్డారు. 20 ఏళ్ల క్రితం ఒక లారీ క్లీనర్ గా ఉన్న విజయానంద రెడ్డి ఆణితి కాలంలో అక్రమ వ్యాపారాలు స్మగ్లింగ్ చేసి అక్రమార్జనతో ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గురజాల జగన్మోహన్ పైన నిరాధారమైన ఆరోపణలకు గట్టిగా విజయానంద రెడ్డికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మే 13న ప్రజలు తమ ఓట్లతో విజయానందరెడ్డిని ఇంటికి సాగనంపుతారని అన్నారు. హుందా రాజకీయం చేయడం వదిలేసి నీచ రాజకీయాలకు పాల్పడుతున్న విజయానంద రెడ్డి తీరును చిత్తూరు నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, చిత్తూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ పరిశీలకులు పల్లెంటి సునీల్ కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, జనసేన అసెంబ్లీ కన్వీనర్ దయారా మ్, మాజీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు అశోక్ ఆనంద్ యాదవ్, జనసేననేత అరిఫ్, బీసీ నేత విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రసాంతంగా జరిగేలా ఏర్పాట్లు

– తిరుపతి రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్

విశాలాంధ్ర–తిరుపతి : తిరుపతి నగరంలో పోలింగ్ ప్రక్రియ ప్రసాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకుంట్టున్నామని తిరుపతి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ తెలిపారు. తిరుపతి అర్బన్ ఎమ్మార్వో కార్యలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో బుధవారం తిరుపతి రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్ మీడియాతో మాట్లాడు తూ మే 13 న జరిగే పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకుంట్టున్నామని తెలిపారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం వరకు ఎన్నికల డ్యూటీ ఓటర్లు 3545 మంది, ఎమర్జెన్సీ సర్వీసుల ఓటర్లు 99 మంది పోస్టల్ బ్యాలెట్ ను, 84 మంది ఇంటి వద్దనే తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని, బుధవారం కూడా మరికొంత మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కోనున్నట్లు ఆర్వో తెలిపారు. మే 13వ తేది ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,02,503 మంది ఓటర్లుగా వున్నారని, ఇందులో 1,52,622 మంది స్త్రీలు, 1,49,846 మంది పురుషులు, ఇతరులు 35 మంది ఓటర్లుగా వున్నారని ఆర్వో తెలిపారు. తిరుపతి అసెంబ్లీ పరిధిలో మొత్తం 274 పోలింగ్ బూతులు వున్నాయని, 323 మంది ప్రిసైడింగ్ ఆఫిసర్లు, 314 మంది ఏపిఓలుగా, 1231 మంది ఓపిఓలుగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తారని, అదేవిధంగా 128 మంది మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వ హిస్తారని తెలిపారు. 274 పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసామని, పోలింగ్ కేంద్రంలోను, బయట కూడా విడియోలు చిత్రికరించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు, త్రాగునీరు, లైటింగ్, ర్యాంపులు, వీలు చైర్లు ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా సిబ్బంది విధుల్లో వుంటారని, అవాంచనీయ సంఘటనలు ఎక్కడైన జరిగితే చట్టప్రకారం క్రిమినలు కేసులు నమోదు చేస్తామని, ఓటర్లు తమ గుర్తింపు కార్డులతో వచ్చి తమ ఓటు హక్కును వినియోగి ంచుకోవాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని తిరుపతి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు.